**01 T & 02 T**

# TELUGU (FIRST LANGUAGE)

## తెలుగు (ప్రథమభాష)

## మాదిరి ప్రశ్నపత్రము-2 : 2025-26

**(Model Question Paper-2025-26)**

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

1. *ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*
3. *ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*
4. *సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.*

### విభాగము- I

**I. అవగాహన - ప్రతిస్పందన** **(24 మార్కులు)**

**1. ఈ కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

నీ యధ్యయనమ్మును సుకృ
తాయాసము నిష్ఫలంబులై చను గురుసే
వాయుక్తి లేక తక్కినఁ
జేయుము నా పలుకు మేలు సేకుఱు నీకున్

**ప్రశ్నలు :**

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) తల్లిదండ్రులకు సేవ చేయకపోతే ఎటువంటి నష్టాలు కలుగుతాయి ?

ఇ) కౌశికునికి మేలు కలగాలంటే అతడు ఏం చేయాలి ?

ఈ) పై పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**(లేదా)**

ఏ పట్టున విసువక ర
క్షా పరుడవు గమ్ము ప్రజల చక్కి విపన్నుల్
గూపెట్టిన విని తీర్పుము
కాపురుషుల మీద నిడకు కార్యభరంబుల్

ప్రశ్నలు :

ఉ) ప్రజలు తమ సమస్యలు చెప్పుకున్నప్పుడు పాలకుడు ఏం చేయాలి?

ఊ) కార్యభారాన్ని ఎవరిపై ఉంచకూడదు ?

ఋ) ప్రజలకు రక్షగా ఉండవలసినది ఎవరు ?

ౠ) పైపద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

ఒక రోజున పాఠాలు చెప్పడం అయిపోయాక ఇంకా చీకటి పడలేదు కదా! అని బొమ్మలు వెయ్యమన్నారు. నేను విమానం బొమ్మ, ఇల్లు బొమ్మ, కిరసనాయిలు బుడ్డి దీపం బొమ్మా వేసాను. యుద్ధం రోజులు, తరచుగా ఆకాశంలో కాస్త కింద నుంచి విమానాలు ఎగురుతుండగా చూసినందువల్లనో ఏమో! అది వేసాను. మా ప్రయివేటు చెప్పే అరుగు ఎదురుగా రోడ్డు మీద కిరసనాయిలు వీధి దీపం ఉంది. అప్పుడే ఒకాయన చిన్న నిచ్చెనతో వచ్చి బుడ్డిదీపంలో కిరసనాయిలు వేసి వెళ్ళడం చూసినందువల్ల మనసులో ఆ రూపం మెదిలి దాని బొమ్మ వేసాను. ఆ రోజుల్లో మావూళ్ళో పెద్దపెద్ద రోడ్లలో మాత్రమే కరెంటు దీపాలు ఉండేవి. మిగతా వీధులన్నిట్లో కిరసనాయిలు దీపాలే.

ప్రశ్నలు :

అ) రచయిత విమానం బొమ్మ వేయడానికి కారణం ఏమిటి ?

ఆ) చిన్న నిచ్చెనతో వచ్చిన వచ్చిన వ్యక్తి ఏం చేశాడు ?

ఇ) ఆ కాలంలో పెద్ద వీధులలో ఎలాంటి దీపాలుండేవి ?

ఈ) పై పేరాననుసరించి ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండములకు చెందినవో వాక్యరూపంలో రాయండి.** **8 మా.**

అ) పరశురాముడు శ్రీరామునితో తన దగ్గరున్న వైష్ణవ ధనస్సునెక్కుపెట్టమని సవాలు విసిరాడు.

ఆ) త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.

ఇ) కబంధుడు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ పంపా సరస్సు ఉన్న ప్రాంతానికి చేరారు రామలక్ష్మణులు.

ఈ) ఆకాశంలోనే నిలిచి శ్రీరాముని శరణు కోరాడు విభీషణుడు.

**విభాగము-II**

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత :** **(44 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **3×4=12 మా.**

**4.** 'ప్రకృతి సందేశం' పాఠ్యభాగ కవి గురించి రాయండి.

**5.** 'కథానిక' ప్రక్రియను వివరించండి.

**6.** 'దశరథుడు' పాత్ర స్వభావం తెలియజేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **4×8=32 మా.**

**7.** "శతక మాధుర్యం" పాఠం ఆధారంగా పది నీతివాక్యాలు రాయండి.

(లేదా)

యుద్ధాలను నివారించడానికి శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి?

**8.** "బతుకు గంప" పాఠం ఆధారంగా ఎల్లమ్మ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(లేదా)

"కన్యాశుల్కం" పాఠ్యభాగం ద్వారా కవి చెప్పదల్చుకున్న అభిప్రాయం ఏమిటో రాయండి.

**9.** శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణం ఏమిటి ?

(లేదా)

రామ రావణ యుద్ధాన్ని గురించి రాయండి.

**10.** మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.

(లేదా)

మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నీవు ఎలా తోడ్పడతావు ?

## విభాగము-III

**III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణాంశాలు)** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **9×2=18 మా.**

**11.** అతడు తాటిచెట్టంత పొడవున్నాడు

**(పై పద్య పాదాలలోని అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి.)** **2 మా.**

**12.** 'ధరలో నెంతటి దుర్జనుండయిన సత్సంగ ప్రభావంబుచే'

**(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి.)** **2 మా.**

**13.** అ) <u>ముకురం</u>లో తన ముఖాన్ని చూసి పిల్లవాడు ఆశ్చర్య పోయాడు.

**(గీత గీసిన పదానికి అర్థం రాయండి.)** **1 మా.**

ఆ) అతడు దేశానికి సేవ చేయాలనే <u>వాంఛ</u>తో సైన్యంలో చేరాడు.

**(గీత గీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి.)** **1 మా.** **2 మా.**

అ) కోరిక ఆ) ఆందోళన ఇ) ఆవేదన ఈ) క్రోధం

**14.** అ) <u>అమృతం</u> సేవించిన వారికి మరణం ఉండదు.

**(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.)** **1 మా.**

ఆ) పండితులు <u>వేదిక</u>పై ఆసీనులు అయ్యారు.

**(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి.)** **1 మా.** **2 మా.**

అ) వికసము, చాట ఆ) వృక్షము, తరుగు

ఇ) అరుగు, తిన్నె ఈ) అంబరము, గగనం

**15.** అ) రైతుల కస్తి వృథా కాకూడదు.

**(గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం రాయండి.)** **1 మా.**

ఆ) ఎల్లమ్మ <u>ప్రాణము</u> విలవిలలాడింది.

**(గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి.)** **1 మా.** **2 మా.**

అ) పగితి ఆ) పక్కి ఇ) ప్రణవం ఈ) పానము

**16.** అ) రాజులు <u>రాజ్యం</u> కోసం యుద్ధాలు చేస్తారు.

**(గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)** **1 మా.**

ఆ) శ్రీరాముని <u>శరము</u>నకు తిరుగులేదు.

**(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.)** **1 మా.** **2 మా.**

అ) బాణము, రెల్లు ఆ) శబ్దార్థము, ధనము

ఇ) కాయము, తనువు ఈ) ఆకాశం, వస్త్రం

**17.** అ) హిమాలయాలు <u>నీహారముతో</u> కప్పబడి ఉన్నాయి.

**(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)** **1 మా.**

ఆ) అర్జునుడి <u>గురువు</u> ద్రోణాచార్యుడు

**(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి.)** **1 మా.** **2 మా.**

అ) భూమిని పాలించువాడు

ఆ) అన్నింటిని తెలిసినవాడు

ఇ) అజ్ఞానాంధకారమును తొలగించువాడు

ఈ) కాంతిని కలుగజేయువాడు

**18.** నిరంతరం సానబట్టుట వలన ఏ విషయంలోనైనా నైపుణ్యం సాధించవచ్చు.

**(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)** **2 మా.**

**19.** 'సుగ్రీవాజ్ఞ' ఈ జాతీయం ఏ అర్థంలో / ఏ సందర్భంలో వాడతారో రాయండి. **2 మా.**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **14 × 1 = 14 మా.**

**20.** అన్నమయ్య గొప్ప <u>సంకీర్తనాచార్యుడు.</u>

**(గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.)** **1 మా.**

**21.** నీలము + కండ్లు

**(సంధిపదాలను కలిపి రాయండి.)** **1 మా.**

**22.** <u>అప్పుడప్పుడు</u> బాల్య స్నేహితులను కలుసుకోవాలి.

**(గీతగీసిన పదం ఏ సంధికి చెందిందో గుర్తించండి.)** 1 మా.

అ) అత్వసంధి ఆ) ఆమ్రేడిత సంధి

ఇ) రుగాగమ సంధి ఈ) సవర్ణదీర్ఘ సంధి

**23.** ప్రతిదినం వ్యాయమం చేయాలి.

**(గీతగీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి.)** 1 మా.

**24.** వారు <u>తిండిగింజలు</u> కోసం కాయకష్టం చేస్తున్నారు.

**(గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)** 1 మా.

అ) తృతీయా తత్పురుష ఆ) చతుర్థీ తత్పురుష

ఇ) పంచమీ తత్పురుష ఈ) షష్ఠీ తత్పురుష

**25.** మతములన్నియు ఒక్క మమతకై పుట్టినవి.

**(ఈ వాక్యానికి సరియైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.)** 1 మా.

అ) మతములు మమత కోసమే పుట్టునవి.

ఆ) అనేక మతములు మమతకై పుడుతున్నాయి.

ఇ) మతములు అన్ని ఒక్క మమతకై పుట్టును.

ఈ) మతాలు అన్నీ ఒక్క మమతకోసం పుట్టాయి.

**26.** సాదా దుస్తులతో హుందాగా తయారయ్యాడు.

**(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)** 1 మా.

**27. కిందివాటిలో క్త్వార్థక క్రియాపదాన్ని గుర్తించండి.** 1 మా.

అ) చెప్పి ఆ) చెప్తే

ఇ) చెప్తూ ఈ) చెప్పినా

**28.** పిల్లలందరూ ఒకచోట చేరారు. పిల్లలందరూ బొమ్మలతో ఆడుకుంటున్నారు.

**(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి.)** 1 మా.

**29.** అతడు కండక్టర్ ఉద్యోగం చేశాడు.

**(సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.)** **1 మా.**

అ) అతనికి కండక్టర్ ఉద్యోగం రాలేదు

ఆ) అతను కండక్టర్ ఉద్యోగం చేయడు.

ఇ) కండక్టర్ ఉద్యోగం అతనిచే చేయబడింది.

ఈ) అతను చేస్తున్నది కండక్టర్ ఉద్యోగమే.

**30.** "నేను రాను" అని రాజు రవితో అన్నాడు.

**(పై ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయండి.)** **1 మా.**

**31.** ఎల్లమ్మ ఆ పని చేయగలదు.

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)** **1 మా.**

**32.** నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను ?

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.)** **1 మా.**

అ) సందేహార్థకం ఆ) ప్రశ్నార్థకం

ఇ) హేత్వర్థకం ఈ) అనుమత్యర్థకం

**33.** పిల్లలూ! మీరందరూ ఆడుకోవచ్చు.

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)** **1 మా.**